# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 233 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 3 డిసెంబర్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608


## ప్రపంచ పటంలో తెలంగాణ రాష్ట్రంను

# నిలబెడుతున్నాం

### కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ వర్సిటీకి సిఎం రేవంత్ శంకుస్థాపన

### తెలంగాణ ఇచ్చిన మన్మోహన్ పేరుతో ఎర్త్ వర్సిటీ... గ్రామాల్లో మంచి సర్పంచ్‌నే ఎన్నుకోండి

**కొత్తగూడెం, డిసెంబర్ 2 (ప్రభాత ఉదయం)**



ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో డాక్టర్ మన్మో హన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ వర్సిటీని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. 60 ఏళ్ల స్వరాష్ట్ర కలను తీర్చింది ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్.. అందుకే దేశంలో ఉన్న ఏకైక ఎర్త్ సైన్స్ వర్సిటీకి ఆయన పేరు పెట్టామని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి పునాది రాయి పడింది కూడా పాల్వంచో లనే అని అన్నారు. రాష్ట్ర ప్రజల చిరాకాల వాంఛ నెరవేర్చిన మన్మోహన్‌సింగ్ పేరుతో ఎర్త్ సైన్స్ వర్సిటీ ఏర్పాటు చేసుకోవడం గర్వకారణం అన్నారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలే ప్రపంచ పటంలో తెలంగాణను నిలబెడుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. భద్రాచలం రాముల వారి సాక్షిగా చెబుతున్నా.. అన్ని జిల్లాలతో పాటు ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత నాది. పాలనకు ఆయువుపట్టయిన శాఖలన్నీ ఖమ్మం జిల్లా మంత్రుల చేతుల్లోనే ఉన్నాయి. రెండేళ్ల క్రితం మీరంతా ఓట్లేసి గెలిపిస్తేనే.. ప్రజలకు మంచి పాలన అందిస్తున్నాం అన్నారు. మంచి ప్రభుత్వం ఉంటేనే ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, ఉచిత కరెంట్, రేషన్ కార్డులు వస్తాయి. గ్రామాల్లో సర్పంచ్‌లు కూడా మంచోళ్లు ఉండాలి. మంత్రులతో కలిసి పనిచేసే మంచి సర్పంచి మీ ఊళ్లో లేకపోతే.. గ్రామాలు దెబ్బతింటాయని అన్నారు. రాజకీయ కక్షలు మాని పదేళ్లు అండగా నిలబడండి. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడదాం. సర్పంచ్ ఎన్నికల్లో మంత్రులు, తుమ్మల, భట్టి, పొంగులేటితో కలిసి గ్రామాలను అభివృద్ధి పథం వైపు నడిపించే వారిని ఎన్నుకోండని సీఎం విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కు కంచుకోట అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మొత్తం కాంగ్రెస్ కు అండగా నిలబడిందన్నారు. 1969లో తెలంగాణ ఉద్యమానికి పునాదులు పడ్డవే పాల్వంచలోనేనని చెప్పారు. 60 ఏండ్లు ఉద్యమం నడవడానికి కారణం ఈ పాల్వంచనే అని చెప్పారు. కొత్తగూడెం థర్మల్ పవర్ ప్లాంట్ కోసం వేలాది ఎకరాలు భూమి ఇచ్చారని చెప్పారు. దేశంలో వ్యవసాయం అభివృద్ధికి కారణం కాంగ్రెస్ అన్నారు రేవంత్. నాగార్జున సాగర్,శ్రీశైలం, ఎస్సారెస్పీ ప్రాజెక్టులు నెహ్రూ కట్టినవేనని తెలిపారు. ఈ పదేళ్లలో ఖమ్మం జిల్లాలోని ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. కృష్ణా,గోదావరి జలాలతో ఖమ్మం జిల్లా

..మిగతా 2లో




## సోనియా, రాహుల్‌పై కేసులు పెడితే

# భయపడేది లేదు

**రాహుల్‌ను ప్రధానిని చేయడమే మన అంతిమ లక్ష్యం**

**పార్లమెంట్‌లో ఓట్ చోరీపై చర్చ రాకుండా కుట్రలు**

**రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పదేళ్లు పాలించినా ఒక్క ఎయిర్‌పోర్ట్ రాలే**

**అభివృద్ధి,సంక్షేమంతో ముందుకు దూసుకెళ్తున్నాం**

**పిసిసి సమావేశంలో సిఎం రేవంత్ కీలక ప్రసంగం**

**హైదరాబాద్, డిసెంబర్ 2 (ప్రభాత ఉదయం)**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలపై కేసులు పెడితే భయపడేది లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా టీపీసీసీ సమావేశంలో పలు అంశాలపై మాట్లాడారు. పార్టీ నేతలు, కార్యకర్తలకు కీలక సందేశం పంపిస్తూ పలు రాజకీయ, పరిపాలనా అంశాలపై తన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని మోదీ వైఖరి పై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తూ.. కాంగ్రెస్ నాయకత్వానికి మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గాంధీని హత్య చేసిన పార్టీ బీజేపీ అని అన్నారు.. నేషనల్ హెరాల్డ్ కేసు పేరుతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను వేధించడం మోదీ ప్రభుత్వ లక్ష్యపూర్వక చర్యే అని విమర్శించారు. ఓటు చోరీపై పార్లమెంట్‌లో

..మిగతా 2లో

## భాజపాకు ప్రత్యామ్నాయం

# ప్రాంతీయ పార్టీలే

### భవిష్యత్తులో థర్డ్ ఫ్రంట్ సాధ్యం

### శివ్‌నాడార్ 'ఇగ్నిషన్' కార్యక్రమంలో కేటీఆర్

**హైదరాబాద్, డిసెంబర్ 2 (ప్రభాత ఉదయం)**



భవిష్యత్తులో కేంద్రంలోని భాజపా ప్రభుత్వానికి ఎప్పటికైనా ప్రత్యామ్నాయం ప్రాంతీయ పార్టీలేనని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టంచేశారు. శివ్‌నాడార్ ఫౌండేషన్ చెన్నైలో మంగళవారం ఏర్పాటుచేసిన 'ఇగ్నిషన్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలో మాట్లాడుతూ.. తన తండ్రి కేసీఆర్ థర్డ్ ఫ్రంట్ కోసం చాలా కష్టపడ్డారని, పలు ప్రాంతీయ పార్టీలకు పిలుపునిచ్చినా వారు ముందుకు రాలేదని తెలిపారు. భవిష్యత్తులో థర్డ్ ఫ్రంట్ సాధ్యమనేనన్నారు. కేంద్రంలో బలంగా ఉన్న భాజపా, కాంగ్రెస్‌లను పైకి రాకుండా చేయడంలో తమిళనాడు రాజకీయాలు చక్కగా పనిచేస్తున్నాయని వివరించారు.

**రాహుల్‌కు దేశంపై ఉన్న విజన్ ఏమిటో నాకు తెలియడంలేదు**

దేశంలోని ప్రతిపక్షాల్లో ఐక్యత లేకపోవడం పెద్ద సమస్యగా మారిందని కేటీఆర్ అన్నారు. "కాంగ్రెస్ పార్టీ వ్యక్తుల్ని ఎంచుకోవడంలో విఫలమవుతోంది. ఆ పార్టీ పునరాలోచించాల్సిన అవసరముంది. ప్రతిపక్షంలో ఉన్న రాహుల్‌గాంధీకి దేశంపై ఉన్న విజన్ ఏమిటనేది నాకైతే తెలియడంలేదు. ఆయన ఏ రోజూ స్టార్టప్స్, ఆవిష్కరణలు, ప్రపంచస్థాయి యూనివర్సిటీల గురించి మాట్లాడటం నేను వినలేదు. ఈ తరహా ప్రవర్తనతో 2026 అసెంబ్లీ ఎన్నికల్లో తమిళనాడులోని డీఎంకేకి కాంగ్రెస్‌తో ముప్పు వాటిల్లవచ్చు. మరోవైపు భాజపా నేతలు జాతి వ్యతిరేక భావాలతో ముందుకెళ్తున్నారు. ఎప్పుడూ పాకిస్థాన్, బంగ్లాదేశ్, హిందూ, ముస్లింల గురించే మాట్లాడుతుంటారు. ఆ పార్టీని వచ్చే ఏడాది తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్‌లలో ప్రజలు గట్టిగా వ్యతిరేకిస్తారు" అని అన్నారు. బ్యూరోక్రసీ నిర్వహణ రాజకీయ నేతలకు ఎదురయ్యే పెద్ద సమస్య అని ఓ ప్రశ్నకు కేటీఆర్ బదులిచ్చారు. 'మేం ఎన్నో ఏళ్లుంటాం. ఆ లీడర్లు ఐదేళ్లే ఉంటారు' అనే భావన అధికారిక వ్యవస్థలో ఉందన్నారు. నేతలకు న్యాయవ్యవస్థ రెండో సమస్యగా ఉందన్నారు. కోర్టుల్లో 5 కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నా వాటి పరిష్కారానికి పకడ్బందీ వ్యవస్థ తీసుకురాలేదన్నారు.

**ఏఐ ముప్పు కాదు.. అవకాశం**

ఏఐ కారణంగా ఉద్యోగాలు పోతున్నాయనే ప్రశ్నకు కేటీఆర్ బదులిస్తూ ఏఐ అనేది ముప్పు కాదని, బ్రహ్మాండమైన అవకాశమని తెలిపారు. ప్రస్తుతం భారత్ అనుకున్నంత పురోగతి సాధించడంలేదనే విషయాన్ని ఉటంకిస్తూ.. '1980ల్లో చైనా, భారత్ రెండూ జీడీపీలో ఒకేలా ఉండేవి. 40 ఏళ్ల తర్వాత చైనా ఆరు రెట్లు ముందుకెళ్లింది. వారు 20 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ గురించి మాట్లాడుతుంటే, భారత్ 3.9 ట్రిలియన్ డాలర్ల గురించి మాట్లాడుకుంటోంది. చైనా పాలసీల్లో సుస్థిరత, దీర్ఘకాలిక ప్రణాళికలు ఉన్నాయి.

# ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్ పేరు మార్పు

### సేవాతీర్థ్ గా మారుస్తూ కేంద్రం ఉత్తర్వులు.. రాజ్‌భవన్‌ల పేర్లు లోక్‌భవన్‌లుగా మార్పు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 2 (ప్రభాత ఉదయం)**

తెలంగాణలోని రాజ్ భవన్ పేరు మారింది. రాజ్ భవన్ ను లోక్ భవన్ గా పేరు మార్చారు. అన్ని రాష్ట్రాల్లో రాజ్ భవన్‌లను లోక్ భవన్ లుగా మార్చాలని కేంద్రం ఉత్తర్వులు జారీ చేయడంతో పేరును మార్చారు. ప్రధాన మంత్రి కార్యాలయం భవనం పేరును కేంద్రం ప్రభుత్వం మార్చింది. దశాబ్దాలుగా సౌత్ బ్లాక్ లో కొనసాగుతున్న ప్రధాన మంత్రి కార్యాలయాన్ని ఆధునీకరించి దాని పేరును సేవా తీర్థ్ గా మారుస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే గవర్నర్ల అధికారిక నివాసం రాజ్ భవన్ ను లోక్ భవన్ గా మార్చాలని కేంద్రం సూచించిన సంగతి తెలిసిందే.. ఈ మేరకు పశ్చిమబెంగాల్,తమిళనాడు, గుజరాత్, అస్సాం, కేరళ, త్రిపుర, ఒడిశా రాజ్ భవన్ లను లోక్ భవన్ లుగా మార్చారు. ఇపుడు తెలంగాణ రాజ్ భవన్ పేరు మారింది.



## ఓటర్ల జాబితా సవరణపై

# చర్చకు అంగీకారం



**8న వందేమాతరం..**

**9న ఎన్నికల సంస్కరణలపై చర్చ**

**స్పీకర్ సమక్షంలో అఖిలపక్ష భేటీలో విపక్షాల అంగీకారం**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 2 (ప్రభాత ఉదయం)**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై చర్చకు కేంద్రం అంగీకరించింది. అయితే ప్రత్యేకంగా 'సర్'పై కాకుండా ఎన్నికల సంస్కరణలు అనే విస్తృత అంశాన్ని సభ ముందు ఉంచనుంది. ఈ మేరకు స్పీకర్ ఓం బిర్లా మంగళవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో కేంద్రం, విపక్షాల మధ్య అవగాహన కుదిరింది. ఆ ప్రకారం డిసెంబర్ 8న వందేమాతరం పై, 9న ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో చర్చ జరుగనున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. 'లోక్‌సభ స్పీకర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నందున దానిపై డిసెంబర్ 8 తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి చర్చ జరపాలని సమావేశం నిర్ణయించింది. అలాగే డిసెంబర్ 9 తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి ఎన్నికల సంస్కరణలపై చర్చ మొదలవుతుంది' అని కిరణ్ రిజిజు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. కాగా, అఖిలపక్ష సమావేశానంతరం మీడియాతో కాంగ్రెస్ విప్ కె.సురేష్ మాట్లాడుతూ, ఎస్ఆర్ఐ అంశంపై చర్చించాలని విపక్షాలు కోరాయని, ఎస్ఐఆర్‌ను కూడా జతచేసి ఎన్నికల సంస్కరణలపై విస్తృత చర్చకు సమావేశం నిర్ణయించిందని తెలిపారు. సభలో 10 గంటల చొప్పున రెండు డిబేట్లకు సమయం కేటాయించారని, అవసరమైతే సమయం మరింత పొడిగించే అవకాశం ఉంటుందని చెప్పారు.

# రూపాయి ఢమాల్.. ఆల్ టైం కనిష్టానికి డౌన్



### నష్టాల బాటలో సాగిన సూచీలు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 2 (ప్రభాత ఉదయం)**

రూపాయి విలువ మరింతగా దిగ జారింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ రూ.90 వద్ద రికార్డు కనిష్టానికి పడిపోవడం మదుపర్లను కలవరపెట్టింది. దీంతో సూచీలకు వరుసగా రెండో రోజు కూడా నష్టాలు తప్పలేదు. రోజంతా సూచీలు నష్టాల బాటలోనే సాగాయి. సోమవారం విదేశీ మదుపర్లు రూ.1, 171 కోట్ల విలువైన షేర్లను అమ్మేయడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తమయ్యారు. అలాగే ఆర్బీఐ వడ్డీ రేట్ల కోత ఇప్పట్లో ఉండదనే అంచనాలు,

..మిగతా 2లో

# గ్యార్వి షరీఫ్ ఆధ్యాత్మిక వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉంది: పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్ సర్కిల్ ):- గ్యార్వి షరీఫ్ ఆధ్యాత్మిక వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు రహీముద్దిన్ ఆహ్వానం మేరకు గ్యారీ షరీఫ్ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్బంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు గ్యార్వి షరీఫ్ ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈరోజు భక్తి, ఐక్యతతో పాటు ఆధ్యాత్మికతతో నిండిన రోజన్నారు. అందరికీ గ్యార్వి షరీఫ్ ఆశీర్వాదాలు, శాంతి, శ్రేయస్సు ఆనందం చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజాన్ని ఐక్య పరచి, మత సామరస్యంతో దైవ ప్రార్థనలు చేసి ఆశీర్వాదాలు పొందే భాగ్యం లభిస్తుందని వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వం



మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లో గ్యార్వి షరీఫ్ వేడుకలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి.

మన దేశ ఐక్యతను చాటుతుందని కాంగ్రెస్ ఈ ఐక్యతా సిద్ధాంతాన్ని బలంగా విశ్వసిస్తూ పాటిస్తుందన్నారు. మత రాజకీయాలకు దేశంలో ఇక కాలం చెల్లనుందన్నారు. ప్రేమ సోదరభావంతో మెలగాలాని అన్ని మతాల సంప్రదాయాలను గౌరవించాలని పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు రహీముద్దీన్ మాట్లాడుతూ మా ఆహ్వానం మేరకు గ్యార్వి షరీఫ్ వేడుకలో ప్రియతమ నాయకులు, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీ మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరు కావడంతో ఈ కార్యక్రమానికి గొప్ప విలువను సంతోషించుకుందని చెప్పారు. ఆయన హృదయపూర్వక మాటలు, మార్గదర్శకత్వం అని, హాజరైన ప్రతి ఒక్కరినీ ప్రేరేపించాయని సమాజంలో ఐక్యతా స్ఫూర్తిని బలోపేతం చేశాయని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీతారాంరెడ్డి, మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జి విఠల్ నాయక్ జిల్లా ఏఎంసి డైరెక్టర్ పూర్ణ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీను, అజీజ్, ఎక్బాల్, నెమలి అనిల్, శ్రీకాంత్ రెడ్డి, రాకేష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, సతీష్ యాదవ్, సురేష్ గౌడ్, జానీ, బాబు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




## మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత

### హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

కూకట్ పల్లి, డిసెంబర్ 2 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ మెయిన్ రోడ్ వద్ద సెవరేజ్ లైన్, స్ట్రాం వాటర్ లైన్లు బ్లాక్ అయ్యి చుట్టుపక్కల కాలనీలలో ప్రతి రోజు డ్రైనేజ్ పొంగుతున్నదని కాలనీ వారి సమాచారం మేరకు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, జలమండలి అధికారులతో కలిసి హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సెవరేజ్ లైన్, స్ట్రాం వాటర్ లైన్లు బ్లాక్ అయ్యి చుట్టుపక్కల కాలనీలలో ప్రతి రోజు డ్రైనేజ్ పొంగుతున్నదని కాలనీ వారి సమాచారం మేరకు జిహెచ్ఎంసి జలమండలి అధికారులతో కలిసి పరిశీలించామని, తక్షణమే శుభ్రపరచాలని, జలమండలి అధికారులు బకెట్ క్లీనింగ్ చేయించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తెలిపారు. అలానే ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతూ సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పేర్కొన్నారు. అలానే పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదితామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి అడిషనల్ డీజీమ్ శివ, వర్క్ ఇన్స్పెక్టర్ నాగరాజు, వారి సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయాల ఉద్యోగులకు వర్శిటీల ద్వారానే నెల నెల వేతనాలు చెల్లించాలి

### ఎం శ్రీనివాస్ యాదవ్



బుద్వేల్, డిసెంబరు 2 (ప్రభాత ఉదయం) : తెలంగాణ రాష్ట్రంలో స్వయం ప్రతిపత్తి కలిగిన విశ్వవిద్యాలయాలకు ఆయా విశ్వవిద్యాలయాల ద్వారా గతంలో ఇచ్చిన మాదిరిగానే నెల నెల వేతనాలు చెల్లించాలని ఆల్ యూనివర్శిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఇంచార్జి అధ్యక్షులు ఎం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా విశ్వవిద్యాలయాలకు ట్రెజరీల ద్వారా వేతనాలు ఇవ్వాలని ప్రయత్నాలు చేస్తున్నారని, అలా చేయవద్దన్నారు.
అవసరమైతే ఉద్యోగుల వివరాలు, వారి ఆధార్, పాన్ కార్డులను తీసుకోవాలని, వేతనాలు మాత్రం విశ్వవిద్యాలయాల ద్వారానే చెల్లించాలన్నారు. ట్రెజరీల ద్వారా అయితే అన్నింటికి ఇబ్బందులు ఏర్పడుతాయన్నారు. విశ్వవిద్యాలయాలు స్వయంప్రతిపత్తి గల సంస్థలని, ఆర్థిక శాఖ నుంచి విశ్వవిద్యాలయాలకు వేతనాలకు సంబంధించిన నిధులు ఇచ్చినట్లయితే విశ్వవిద్యాలయాలు నెల నెల వారి ఉద్యోగులకు వేతనాలు ఇవ్వడం జరుగుతుం దని గుర్తు చేశారు. ఆర్థికశాఖ కార్యదర్శి నిర్వాహకంతో గత నెలలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి 12వ తేదీన వేతనాలు ఇచ్చారన్నారు. డిసెంబరు నెల లో సైతం రెండవ తేదీ వచ్చినా వేతనాలు ఇవ్వలేదన్నారు. ప్రతి నెల విశ్వవిద్యాలయాల ఉద్యోగులకు వేతనాలు ఆలస్యంగా చెల్లిస్తే చెక్ బౌన్స్ లు అవుతాయని, లోన్ లు చెల్లించడానికి ఇబ్బందులు ఏర్పడుతాయని, సీ బిల్ పడిపోయి ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందన్నారు. ఈ విషయమై అవసరమైతే ఆల్ యూనివర్శిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులతో పాటు విశ్వవిద్యాలయాల నాయకత్వం తో కలసి ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ని కలుస్తాం అన్నారు.




అవగాహన ఒప్పందం మార్చుకుంటున్న అధికారులు

## మాన్యువల్ సాయిల్ టెస్టింగ్ కిట్ ప్రజాదరణ కోసం అవగాహన ఒప్పందం

బుద్వేల్, డిసెంబరు 2 (ప్రభాత ఉదయం) మాన్యువల్ సాయిల్ టెస్టింగ్ కిట్ తయారీ, ఉత్పత్తి , మార్కెటింగ్, ప్రజాదరణ కోసం రాజేంద్రనగర్ లోని భారత వ్యవసాయ పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్), హైదరాబాద్ లోని నోవల్జిన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (అగ్రి ఇన్నోవేట్ ఇం డియా లిమిటెడ్, న్యూ డిల్లీ ద్వారా) తో టెక్నాలజీ లైసెన్స్ ఒప్పందం కుదుర్చుకుంది. మం గళవారం రాజేంద్రనగర్ లోని ఐఐఆర్ఆర్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం, నోవల్జీస్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన బిపిన్ కుమార్ లు సంతకాలు చేసి ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత లు డాక్టర్ బ్రజేంద్ర, డాక్టర్ కన్నన్, డాక్టర్ ఆర్ మహేంద్రకుమార్, డాక్టర్ ఎంబీబీ ప్రసాద్ బాబు లు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం: చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

### కానుకుంటలో బిఆర్ఎస్ పార్టీలోకి యువకుల చేరిక

పటాన్ చెరు,డిసెంబర్ 2 (ప్రభాత ఉదయం): బిఆర్ఎస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని గ్రామ పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సుమారు 50 మంది యువకులు బిఆర్ ఎస్ పార్టీలో చేరారు. గోవర్ధన్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి మార్గంలో పయనించాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా అభివృద్ధి కొనసాగాలంటే గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ మరింత బలపడాల్సిన అవసరం ఉందన్నారు. ఆ నమ్మకంతోనే పార్టీలో చేరికలు భారీ స్థాయిలో జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నక్క వెంకటేష్ గౌడ్, సర్పంచ్ అభ్యర్థి యాదిగిరి యాదవ్, ముదిరికాచారి, విశాల్ గౌడ్ భార్గవ్ చారి, శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణారెడ్డి,బాల్ రెడ్డి, నాగులు,వెంకటేష్, కాంతారావు, రాజు, యాదగిరి, రాహుల్ యాదవ్, జనార్ధన్, బన్నీ, శేఖర్, ఆసిఫ్, నాయకులు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అయ్యప్ప మహాపడి పూజ కోసం ఎమ్మెల్యేకు ప్రత్యేక ఆహ్వానం

పటాన్ చెరు, డిసెంబర్ 2 (ప్రభాత ఉదయం): అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజా కార్యక్రమంలో హాజరుకావాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కి సీనియర్ జర్నలిస్టు కె ప్రదీప్ రాజు ఆహ్వాన పత్రం అందజేశారు. మంగళవారం పటాన్ చెరు లోని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్వగృహంలో ఆయనను కలిసి ఈనెల 7వ తేదిన గడ్డపోతారం లో నిర్వహించ తలపెట్టిన 18వ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి హాజరుకావాలని ఎమ్మెల్యేను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యేను ఆహ్వానించిన వారిలో పాత్రికేయులు నగేష్, ఆంజనేయులు, తదితరులున్నారు.




## సిఎస్ ఆర్ నిధులతో చేపట్టిన పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

పటాన్ చెరు, డిసెంబర్ 2 (ప్రభాత ఉదయం): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి గ్రామంలో శాండ్విక్ పరిశ్రమ కోటి రూపాయల సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన వివిధ కార్యక్రమాలను పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమానికి హాజరైన వారిలో గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, పరిశ్రమ సి ఎస్ ఆర్ హెడ్ రవి వర్మ, సీనియర్ నాయకులు తదితరులున్నారు.

## ప్రపంచ పటంలో తెలంగాణ రాష్ట్రంను నిలబెడుతున్నాం

మొదటి పేజీ తరువాయి...

తడవాలన్నారు. ఎడ్యుకేషన్ కు సంబంధించి ప్రతీ అవకాశాన్ని జిల్లాకు ఇస్తున్నామన్నారు. పదేండ్లు పాలించినోళ్లు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత తనదన్నారు. సర్కార్ ఏ సంక్షేమ పథకం మొదలు పెట్టినా..ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభించామని.. సన్నబియ్యం,రేషన్ పంపిణీ ఈ జిల్లా నుంచే ప్రారంభించామన్నారు. మీ ఓటే ఆయుధంగా మారి ప్రజాపాలన అందిస్తుందన్నారు. మంచోడినే సర్పంచ్ గా ఎన్నుకోవాలని.. మందుకో..డబ్బుకో ఓటేస్తే ఊరు మునుగుతుందని సూచించారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,ఎంపిలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రూపాయి ఢమాల్.. ఆల్ టైం కనిష్టానికి డౌన్

మొదటి పేజీ తరువాయి...

అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు, క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడం సూచీలను వెనక్కి లాగాయి. దీంతో ఈ రోజు సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలతో రోజును ముగించాయి..గత సెషన్ ముగింపు (85, 6416)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 300 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత ఆ నష్టాలు మరింత పెరిగాయి. నెగిటివ్ వార్తల కారణంగా చివర్లో అమ్మకాలు పెరగడంతో సెన్సెక్స్ భారీగా నష్టపోయింది. చివరకు సెన్సెక్స్ 503 పాయింట్ల నష్టంతో 85, 138 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 143 పాయింట్ల నష్టంతో 26, 032 వద్ద స్థిరపడింది. ఆసియన్ పెయింట్స్, హిటాచీ ఎనర్జీ, మదర్సన్, వోడాఫోన్ ఐడియా, గెన్‌మార్క్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. ఇండియన్ బ్యాంక్, నవుమా హెల్త్‌కేర్, ఎన్‌బీసీసీ, జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, అదానీ ఎనర్జీ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 132 పాయింట్లు నష్టపోయింది. బ్యాంక్ నిఫ్టీ 407 పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 89.87గా ఉంది.

## సోనియా, రాహుల్‌పై కేసులు పెడితే భయపడేది లేదు

మొదటి పేజీ తరువాయి...

చర్చ జరగకుండా విచ్చలవిడిగా కేసులు తెరపైకి తీసుకువచ్చారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ విలువలను కాపాడే బాధ్యత అందరిదినని, రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు మద్దతుగా నిలబడే తీర్మానం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నేషనల్ హెరాల్డ్ సిబ్బందికి వీరు ఆర్థిక సహాయం అందించారన్నారు. ప్రైవేట్ సంస్థల్లో పని చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవని.. ఈ నేపథ్యంలో ఎప్పుడో మూతపడిన నేషనల్ హెరాల్డ్ సిబ్బందిని మంచి ఆలోచనతో వీరు ఆర్థికంగా ఆదుకున్నారని గుర్తు చేశారు. పత్రికను తిరిగి నడిపించాలనే ఉద్దేశ్యంతో బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా కొంత మంది కాంగ్రెస్ పార్టీ నేతలను తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక పత్రిక ఉండాలని నిర్ణయించి.. నేషనల్ హెరాల్డ్ పత్రిక పునరుద్ధరించే ప్రక్రియను వారు చేపట్టారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. దేశం కోసం గాంధీ కుటుంబం త్యాగం చేసిందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. మంగళవారం హైదరాబాద్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలో కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ఆయన సోదాహరణంగా వివరించారు. డిసెంబర్ 7వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్తామని చెప్పారు. ఈ యూనివర్సిటీ అభివృద్ధికి ఎంత ఖర్చు అయినా నిధులు కేటాయిస్తామన్నారు. ఓయూను ప్రపంచస్థాయిలో నిలబెడతామని ఆయన ప్రకటించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామన్నారు. 9వ తేదీన తెలంగాణ - 2047 పాలసీ డాక్యుమెంట్ ఆవిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి దిగ్గజ నేతల సలహాలు సైతం తీసుకున్నామని పేర్కొన్నారు. కోర్ అర్బన్‌ను క్యూర్ చేయాలని తాము నిర్ణయించామన్నారు. కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తున్నామని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, పరిశ్రమల తరలింపు తదితర అంశాలు తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని వివరించారు. కొన్ని పరిశ్రమలు నడిచే పరిస్థితి లేక మూతపడ్డాయన్నారు. మరికొన్ని పరిశ్రమల ఊరు, నగరం నడిబొడ్డున ఉన్నాయని.. ఆయా పరిశ్రమల ను తరలిస్తే కొంత భూమి అందుబాటులోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకెళ్తున్నామన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు ఒక్క ఎయిర్‌పోర్టు కూడా తేలేదంటూ బీఆర్ఎస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4 ఎయిర్‌పోర్టులు తెచ్చామని గుర్తు చేశారు. సంక్షోభంలో ఉన్న తెలంగాణను సంక్షేమం దిశగా తీసుకెళ్తున్నామని వివరించారు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీ రాష్ట్రంగా చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. అందరి కృషితో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘా టించారు. కోటి మంది మహిళలకు చీరలు అందించడమే తమ లక్ష్యమన్నారు. చీరలు అందలేదంటూ ఫిర్యాదులు వస్తే అందుకు డీసీసీలదే బాధ్యత అంటూ సీఎం హెచ్చరించారు. డిసెంబర్ నెలాఖరులోగా మహిళలందరికీ చీరలు అందించాలని డీసీసీలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇక రాష్ట్ర పరిపాలన గురించి మాట్లాడుతూ.. సంక్షోభంలో ఉన్న తెలంగాణను సంక్షేమ దిశగా ముందుకు తీసుకెళ్తున్నాం. కొత్త సర్పంచులు ఎన్నికయ్యే సందర్భంలో జిల్లా అధ్యక్ష పదవులు రావడం మీకు గొప్ప అవకాశం. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సులు వంటి సంక్షేమ పథకాలపై చర్చ పెట్టాలని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ.. కేసీఆర్ ఇచ్చిన చీరలు పనికిరావని ప్రజలు నిందించారు. కానీ, మనం నిజాయితీతో కోటి మందికి చీరలు ఇస్తున్నాం. ఏ ఆడబిడ్డ కూడా చీర దక్కకుండా ఉండకూడదని తెలిపారు. డిసెంబర్ నెలాఖరులోగా చీరలు అందజేయకపోతే అది జిల్లా కాంగ్రెస్ కమిటీల బాధ్యత అవుతుందని హెచ్చరించారు. అలాగే అభివృద్ధి ప్రణాళికలపై మాట్లాడుతూ.. నాచారం ప్రాంతం లోని పరిశ్రమలను పట్టణం వెలుపలకు మార్చాలని, ఇందుతో మధ్యతరగతి కుటుంబాలు భూములు కొనుగోలు చేయగలవని, పేదలకు అవకాశాలు పెరుగుతాయని చెప్పా రు. అలాగే వరంగల్ ఎయిర్‌పోర్ట్ శంకుస్థాపన డిసెంబర్‌లో జరుగుతుందని వెల్లడించారు. మరోవైపు రాష్ట్రానికి బుల్లెట్ ట్రైన్ ఎందుకు ఇవ్వడం లేదని మోదీని ప్రశ్నిస్తానని, ఇస్తే.. ప్రజలకి మంచిది, ఇవ్వకపోతే తెలంగాణ ప్రజల రియాక్షన్ బీజేపీ చూస్తుందని వ్యాఖ్యానించారు.

# రాబోయే వేసవిలో లోడ్‌కు సరిపడేలా అన్ని సత్వర చర్యలు

## ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐ.ఏ.ఎస్

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 02 (ప్రభాత ఉదయం): రాబోయే వేసవిలో లోడ్ కు సరిపడేలా 100 నుండి 160 కెవిఎ ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యం పెంపు చేసే విధంగా చూడాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. మంగళవారం జనగాం జిల్లాలోని వడ్లకొండ 220 / 132 కెవి సబ్ స్టేషన్ ను ఎన్పీడీసీఎల్ సీఎండీ సందర్శించి అక్కడ కొత్తగా అవసరమైన ఫీడర్ల కొరకు ప్రతి పాదనలు పంపాలని చెప్పారు . అనంతరం నూతనంగా నిర్మించే సూపరింటెండెంట్ ఇంజనీర్ కార్యాలయాన్ని కూడా పరిశీలించి పలు సూచనలు చేశారు. పనుల పురోగతిపై చర్చిస్తూ అధునాతనంగా తీర్చిదిద్దాలని , పచ్చదనం , మొక్కలు ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు . తదనంతరం 33/11 కెవి పెంబర్తి గేట్‌వే సబ్ స్టేషన్‌ను సందర్శించి , ఈ సందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న (ఆపరేషన్ %డ% మెయింటెనెన్స్) సిబ్బందితో సమావేశమై, విద్యుత్ సరఫరా నాణ్యత, ఫీల్డ్ సమస్యలు, భద్రతా చర్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు . సీఎండీ డివిజనల్ ఇంజనీర్లతో సమీక్షిస్తూ రియల్ టైం


220/132 కేవీ సబ్ స్టేషన్ సందర్శించిన ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి

ఫీడర్ మానిటరింగ్ సిస్టం పనులు %అ%వేగంగా పనులు అయ్యేలా చూడలని కోరారు . ఇంటర్ లింకింగ్ పనులు, కొత్త సబ్ స్టేషన్ ల నిర్మాణం పనులు త్వరగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ కలెక్షన్లు 100 శాతం రావాలని అన్నారు. వినియోగదారుల విశ్వాసాన్ని పెంచేది, ఫీల్డ్ స్థాయిలో వినియోగదారులతో నేరుగా ఇంటరాక్షన్ అయ్యేది ఓ అండ్ ఎం సిబ్బందే అని అన్నారు . విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు ఫీల్డ్ సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఉండాలని సీఎండీ అన్నారు . “ఒక్క చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారి తీస్తుంది. కాబట్టి భద్రతకు ఎల్లప్పుడూ అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి అని , పని ప్రారంభించే ముందు ఎల్సి యాప్ ద్వారా అనుమతి తీసుకోవడం తప్పనిసరి” అని పేర్కొన్నారు ఉద్యోగులకు అత్యాధునిక భద్రతా పరికరాల అందుబాటులో సంస్థ భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఉద్యోగుల రక్షణ కోసం అవసరమైన హెల్మెట్, గ్లోవ్స్, పోర్టబుల్ ఎర్తింగ్ రాడ్స్, షార్ట్ సర్క్యూట్ కిట్లు, సేఫ్టీ షూస్, ఇన్సులేటెడ్ టూల్స్, వోల్టేజ్ డిటెక్టర్లు అన్ని రకాల భద్రతా పరికరాలు అందిస్తున్నామని సీఎండీ తెలిపారు. సమిష్టి కృషితోనే ప్రమాదాలు తగ్గుతాయని, ఫీల్డ్ సిబ్బంది నుండి సీనియర్ అధికారుల వరకు ప్రతి ఒక్కరూ భద్రతపై ఒకే దృష్టితో పనిచేస్తేనే ప్రమాదాలు పూర్తిగా తగ్గుతాయని అన్నారు. ఈ దిశగా సంస్థ ఇప్పటికే పలు సంస్కరణలు చేపట్టిందని, భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేస్తున్నామని వెల్లడించారు. సిబ్బంది పనిలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, మెటీరియల్ అవసరాలు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జనగాం సూపరింటెండింగ్ ఇంజనీర్ సిహెచ్. సంపత్ రెడ్డి, డిఈ లు లక్ష్మీనారాయణ రెడ్డి, గణేష్, విజయ్ కుమార్, సారయ్య, ఏడిఈ స్వామి రెడ్డి, ఈఈ సివిల్ వెంకటేశ్వర్లు, ఎస్ఏ ఓ సుదర్శన్ తదితర అధికారులు పాల్గొన్నారు.


చింతలకుంట గ్రామంలో విచారణ చేపట్టిన అధికారులు

# ప్రలోభాలాకు గురి చేస్తే చర్యలు తప్పవు

## తహసీల్దార్ హరికృష్ణ

కేటీదొడ్డి , డిసెంబర్2(ప్రభాత ఉదయం)గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమీషన్ నిబంధనలకు విరుద్ధంగా నాయకులు గాని ప్రజలు గాని వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ హరికృష్ణ, ఎస్సై శ్రీనివాసులు, ఎంపీడిఓ రమణరావు హెచ్చరించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మొదటి విడతగా ప్రారంభమైనటువంటి నామినేషన్ల ప్రక్రియలో భాగంగా చింతలకుంట గ్రామ సర్పంచ్ గా నామినేషన్ వేయనున్న సర్పంచ్ అభ్యర్థి ప్రతిపాదికుడి నామినేషన్ పత్రాలు చించివేసి, దౌర్జన్యాలకు పాల్పడారంటూ జిల్లాకలెక్టర్ బిఎం సంతోష్ కు ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం కేటిదొడ్డి తహసీల్దార్, ఎంపీడిఓ, ఎస్ఐలు చింతలకుంట గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టారు. చింతలకుంట గ్రామ సర్పంచ్ పోటీ చేయొద్దని గ్రామానికి చెందిన నాయకులు దౌర్జన్యాలు పాల్పడారంటూ బాధితులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామపంచాయతీని రూ.38.50 లక్షలకు వేలం పాట పాడి ఏకగ్రీవం చేసుకున్న ఓ నేతకు వ్యతిరేకంగా కొందరు యువకులు నామినేషన్ వేయడానికి వెళ్ళగా, నామినేషన్ సెంటర్ దగ్గర ఆయన అనుచరులు దాడి చేసి నామినేషన్ పత్రాలను చించేయడం జరిగిందన్నారు. ఈ విషయం పలు పత్రికలో వార్తలు రావడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టాలని ఆదేశించడం జరిగిందని తహసీల్దార్ తెలిపారు. ప్రజాస్వామ్యంలో వేలం పాటలు చట్ట విరుద్ధం, ఎవరైనా ప్రలోభాల గురి చేస్తే వారి ఎన్నిక రద్దు చేసే అధికారం ఎలక్షన్ కమిషన్ కు ఉంటుందన్నారు. పూర్తి నివేధికను జిల్లా కలెక్టర్ కు సమర్పించడం జరుగుతుందన్నారు.


శామీర్ పేట సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ వేస్తున్న శ్యామల ప్రవీణ్

# ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

## కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్ధులను గెలిపించండి:

## మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్

జనగామ, డిసెంబర్ 2(ప్రభాత ఉదయం) జనగామ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆశీస్సుల తో జనగామ మండలం శామీర్ పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తాండ్ర శ్యామల ప్రవీణ్ నామినేషన్ వేసే సందర్భంలో గ్రామంలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ జనగామ లో ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుంది. అదేవిధంగా గ్రామాలు అభివృద్ధి లో ముందుకు పోవాలంటే కాంగ్రెస్ పార్టీ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధిలను గెలిపించండి అని ప్రజలను కోరారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అందరి సమక్షంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో వద్దకు వెళ్ళి నామినేషన్ దాఖలు చేసారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడగొండ కృష్ణ రెడ్డి, జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, పాక్స్ డైరెక్టర్ వంగల మల్లారెడ్డి, మాజీ కౌన్సిలర్ బోట్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు డాక్టర్ కరుణాకర్ రాజు, చెంచారపు కరుణాకర్ రెడ్డి, బాల్నే సుధాకర్, బత్తుల లక్ష్మీనారాయణ, కంసాని భాస్కర్ రెడ్డి, చాట్ల రవీందర్, గద్ద లక్మణ్, సాదం మధుసూదన్, శివరాత్రి కుమార్, సాదం జంపన్న, బనుక సిద్ధిరాజ్ యాదవ్, సాదం చిన్న, తాండ్ర ప్రశాంత్, యదులు, యాదగిరి, సోనబోయిన సంపత్, పత్తి నరేందర్, తొట్టె నర్సింగ్, బనుక వీరస్వామి, గద్ద నవీన్, మెడుదూల రాజు,ఎస్కె పాషా, అరవింద్, గ్రామ మహిళా కాంగ్రెస్ నేతలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ డీసీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు లోకేటి రమేష్

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 03 (ప్రభాత ఉదయం) : సిపిఐ (మావోయిస్టు) దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ (డి.కె.ఎస్.జడ్.సి) సౌత్ బస్తర్ డీవీసీ పరిధిలోని చైతన్య నాట్య మంచ్ (సిఎన్ఎం) లో డివిజనల్ కమిటీ సెక్రెటరీ (డీసీఎస్) స్థాయి నాయకుడు లోకేటి రమేష్ అలియాస్ అశోక్ డిసిఎస్ అలియాస్ నరేందర్ అలియాస్ రాజేశ్వర్ అలియాస్ రమేశ్ రావు డిసీఎస్ లో రెండు దశాబ్దాలుగా సౌత్ బస్తర్ డిసిఎస్ ప్రాంతంలో నిషేధిత సిపిఐ (మావోయిస్టు) పార్టీలో అజ్ఞాతంలో ఉండి పని చేసిన లోకేటి రమేష్ వరంగల్ వెస్ట్ జోన్ జనగామ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ ఎదుట లొంగిపోయారు. మంగళవారం జనగామ డీసీపీ కార్యాలయంలో స్థానిక డీసీపీ రాజమహేంద్ర నాయక్ విలేకర్ల సమావేశం నిర్వహించి తెలిపిన వివరాల ప్రకారం సిపిఐ (మావోయిస్టు) పార్టీ అజ్ఞాత నాయకుడు, సిపిఐ (మావోయిస్టు) దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ (డి.కె.ఎస్.జడ్.సి) సౌత్ బస్తర్ డీవీసీ పరిధిలోని చైతన్య నాట్య మంచ్ (సిఎన్ఎం) లో డివిజనల్


విలేకరుల సమావేశం లో మాట్లాడుతున్న డీసీపీ రాజా మహేంద్ర నాయక్

కమిటీ సెక్రెటరీ (డీసీఎస్) స్థాయి నాయకుడు లోకేటి రమేష్ అలియాస్ అశోక్ డిసిఎస్ అలియాస్ నరేందర్ అలియాస్ రాజేశ్వర్ అలియాస్ రమేశ్ రావు సౌత్ బస్తర్ డీవీసీ సిఎన్ఎంలో డిసీఎస్ రెండు దశాబ్దాలుగా సౌత్ బస్తర్ డిసిఎస్ ప్రాంతంలో నిషేధిత సిపిఐ (మావోయిస్టు) పార్టీలో అజ్ఞాతంలో పని చేసిన మావోయిస్టు పార్టీని వీడి తెలంగాణ రాష్ట్ర పోలీసు వరంగల్ వెస్ట్ జోన్ జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ సమక్షంలో లొంగిపోయారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్న వివిధ రకాల సహాయ సహకారాలకు ఆకర్షితులై జన జీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని లోకోటి రమేష్ జన జీవన స్రవంతిలో కలిసినట్లు డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తెలిపారు. ఈ మావోయిస్టు పై ఎనిమిది లక్షల రివార్డు బహుమతి ప్రకటించబడిందని, అందులో భాగంగా ఈ రోజు 25వేల రూపాయలు నగదు అందచేస్తున్నట్లు, మిగతా డబ్బులు డీడీ ద్వారా ఇవ్వడం జరుగు తుందని డీసీపీ వివరించారు. ఈ విలేకర్ల సమావేశంలో జనగామ ఏసీపీ పండరీ చేతన్ కుమార్, స్టేషన్ ఘనపూర్ ఏసీపీ భీమ్ శర్మ, జనగామ సీఐ సత్యనారాయణ రెడ్డి, రఘునాథపల్లి సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, రఘునాథ్ పల్లి ఎస్సై నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి జిల్లాలో మూడవ విడత నామినేషన్ ప్రక్రియ

## దేవరోప్పుల, కొడకండ్ల, పాలకుర్తి మండలాల్లో నామినేషన్ స్వీకరణ కి ఏర్పాట్లు పూర్తి

## ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 02(ప్రభాత ఉదయం): సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరిగే మూడవ విడత నామినేషన్ స్వీకరణ ప్రక్రియకి పూర్తి ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ నెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు, దేవరోప్పుల, కొడకండ్ల, పాలకుర్తి మండలాలకు సంబంధించిన 91 గ్రామపంచాయతీలు, 800 వార్డులకు జరిగే మూడవ విడత నామినేషన్ ప్రక్రియ కి సంబందించి అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం గా ఉన్నారన్నారు. 5 గంటలకు



నామినేషన్ కేంద్రం గేటు మూసివేయాలని, నామినేషన్ కేంద్రంలో ఉన్న అభ్యర్థుల నుండి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలని, ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ప్రక్రియ ను త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణ లో అలసత్వం వహించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ స్వీకరణ కేంద్రం ముందు గ్రామపంచాయతీలోని వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల వివరాలను ప్రదర్శించాలని, నామినేషన్ కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరిని అనుమతించరని.. నామినేషన్ సమర్పించే అభ్యర్థులు, ప్రతిపాదించే వారికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు.నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల సంఘం జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు.



# వసతి గృహాల్లో మెనూ పాటించాలి

## జిల్లా షెడ్యూల్ కులాల అధికారి మల్లికార్జున్

కొత్తకోట, డిసెంబర్ 2( ప్రభాత ఉదయం)వసతి గృహాల్లో మెనూ పాటించాలి అని జిల్లా షెడ్యూల్ కులాల అధికారి మల్లికార్జున్ అన్నారు,మంగళవారం మండలం కేంద్రంలో ప్రభుత్వ ఎస్సీ వసతి గృహాలను ఆకస్మికంగా ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలను సందర్శించారు. వసతి గృహాల్లో విద్యార్థులకు అందుబాటులో ఉన్న సదుపాయాలను స్వయంగా పరిశీలించారు,విద్యార్థుల మాట్లాడి కిచెన్,స్టోర్ రూమ్,మరుగుదొడ్లు, వాషింగ్ జొన్ లను తనిఖీచేశారు.విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలిస్తున్నామని అన్నారు, విద్యార్థులకు చలి తీవ్రత ఉన్నందువల్ల వేడి వేడి భోజనం అందించాలని సిబ్బందికి ఆయన సూచించారు,ఈ కార్యక్రమంలో సహాయ సంక్షేమ అధికారి జె బెనర్జీ, సహాయ సంక్షేమ అధికారి మల్లేశం,సహాయ సంక్షేమ అధికారి శ్వేత, సిబ్బంది పాల్గొన్నారు.


శ్రీరామ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

# ఉప్పల్ డివిజన్‌ను ఉత్తమ డివిజన్‌గా తీర్చిదిద్దుతా: రజిత పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్ సర్కిల్ ):- ఉప్పల్ డివిజన్లో ఉత్తమ డివిజన్ గా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ అభివృద్ధిలో భాగంగా శ్రీరామ కాలనీ లో 44 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కాలనీలవాసులు రోడ్డు సమస్యలను తన దృష్టికి తీసుకు వచ్చినట్లు చెప్పారు. కాలనీవాసుల విన్నపం మేరకు సంబంధిత అధికారులతో మాట్లాడి సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టానని అన్నారు. డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తేవాలని కాలనీవాసులకు విన్నవించారు. తన దృష్టికి వచ్చిన వెంటనే నెలకొన్న సమస్యలకు నమస్కారం మార్గం చూపుతానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్, ఏఈ రాజ్ కుమార్, మోత్కూరి కృష్ణ శర్మ, బిక్కుమల్ల అంజయ్య గుప్తా, సల్ల ప్రభాకర్ రెడ్డి, శమీర్పేట్ రాకేష్ రెడ్డి, బిక్కుమాల సంతోష్ గుప్తా,సంతోష్, బసవరాజు, హరి గుప్తా, ప్రశాంత్ రెడ్డి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.


కార్పొరేటర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

# ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలి

## ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (అల్వాల్ సర్కిల్):- శాంతి శ్రీనివాసరెడ్డి అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను అట్టహాసంగా జరుపుకున్నారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి పాల్గొని జన్మదిన కేక్ కట్ చేసి కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజాసేవయే పరమావధిగా పనిచేస్తున్న శాంతి శ్రీనివాస్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఆల్వాల్ బి ఆర్ ఎస్ నాయకులతో పాటు అల్వాల్ నాయకులు చరణ్, గిరి, శోభన్ బాబు, ప్రేమ్ కుమార్, మల్లేష్ గౌడ్, లోకేష్, ప్రశాంత్ రెడ్డి, మోసిన్, సాజిత్, నందిని తదితరులు పాల్గొన్నారు.

# బీమా సొమ్ము కోసం అన్నను చంపిన తమ్ముడు

కరీంనగర్, డిసెంబర్ 2 (ప్రభాత ఉదయం) జరిగిన ఓ రోడ్డు ప్రమాదంపై దర్యాప్తు చేసిన పోలీసులకు అది హత్యగా తేలింది. ఈ ఘటన కరీంనగర్ జిల్లాలో జరిగింది. బీమా సొమ్ము కోసం ఓ వ్యక్తి.. సొంత అన్నను దారుణంగా హత్య చేసిన ఘటన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరిగింది. టిప్పర్‌తో ఢీకొట్టి చంపి.. ప్రమాదంగా చిత్రీకరించాడు. మూడ్రోజుల క్రితం జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. నవంబరు 29న రామడుగు మండల కేంద్రానికి చెందిన మామిడి వెంకటేశ్ (39) టిప్పర్ ఢీకొని మృతి చెందినట్టు పోలీసులకు సమాచారం అందింది. శనివారం రాత్రి మట్టి తరలిస్తున్న టిప్పర్ బ్రేక్ డౌన్ కాగా.. వెంకటేశ్ టిప్పర్ ముందు భాగంలో మరమ్మతు చేస్తున్నాడు. ఇది గమనించని మృతుడి తమ్ముడు నరేష్.. టిప్పర్ స్టార్ట్ చేసి ముందుకు నడిపించాడు. వెంకటేశ్‌పై నుంచి టిప్పర్ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు‘ అని మృతుడి తండ్రి నర్సయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులకు నిందితుడి వ్యవహార శైలిపై అనుమానం రావడంతో మరింత లోతుగా విచారణ జరిపారు. వెంకటేశ్ హత్యకు కుట్ర ప్రణాళికను నిందితులు ఫోన్‌లో వీడియో తీశారు. ఆ వీడియో దొరకడంతో అసలు విషయం వెలుగు చూసింది. ఈ కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. మృతుడు వెంకటేశ్ పేరుతో రెండు నెలల్లోనే 10 కంపెనీలలో రూ.4.14 కోట్ల విలువైన బీమా పాలసీలు నరేశ్ తీసుకున్నట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. బీమా సొమ్ము కోసమే ఈ హత్య జరిగినట్టు పోలీసులు తేల్చారు.

# రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను విజయవంతం చేస్తాం

### రాష్ట్ర ఐటీ,జిల్లా మంత్రి శ్రీధర్ బాబు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,డిసెంబర్02(ప్రభాత ఉదయం)ఈనెల 8,9వ తేదీలలో జరగబోయే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ను విజయవంతం చేయడం జరుగుతుందని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖమంత్రి,జిల్లా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.ప్రతి ఒక్కరూ ఫ్యూచర్ సిటీలో "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి హాజరై పరిశీలించారు.మంగళవారం రంగారెడ్డి జిల్లా గ్లోబల్ సమ్మిట్ వేదికను రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ,జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు,ఇతర విభాగాల ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి సమ్మిట్ ప్రాంగణంలో ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి అధికారులకు సలహాలు,సూచనలు చేశారు.ఈ నెల 5వ తేదీలోపు పనులన్నీ పూర్తి చేయాలని,ఎక్కడ పనులను పెండింగులో పెట్టకుండా వేగవంతగా పూర్తి చేయాలని,6వ తేదీన డ్రై రన్ చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని,ఏ ఒక్క చిన్న పొరపాటు జరగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచనలు చేశారు.విభాగాల వారీగా అప్పగించిన బాధ్యతలు,వాటి పురోగతిపై సమీక్షించారు.ఇతర దేశాలు,రాష్ట్రాల నుంచి వచ్చే డెలిగేట్స్,అతిథులు,వారికి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని పార్కింగ్, లాజిస్టిక్స్,హాస్పిటాలిటీ,శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు,ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి,రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి,ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్,రెవెన్యూ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్,ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటి కమిషనర్ శశాంక,రాచకొండ కమీషనర్ సుధీర్ బాబు,ప్రోటోకాల్ సెక్రటరీ నర్సింహా రెడ్డి,అధికారులు ప్రేమ్ రాజ్,హైదరాబాద్ మెట్రోపాలిటన్ నీటి సరఫరా బోర్డు ఎండీ కె.అశోక్ రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి,ఆర్ అండ్ బి,ఫైర్ సేఫ్టీ,ట్రాన్స్పోర్ట్,ఆర్టీసీ, టిజిఎస్పీడిసిఎల్,టూరిజం, ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## హెూటళ్లు, లాడ్జీలకు బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి కీలక ఆదేశాలు

### భద్రతా నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు

### లాడ్జిలకు వచ్చే విజిటర్స్ ధ్రువీకరణ వివరాలు పక్కాగా తీసుకోవాలి

### మహిళలకు రూములు కేటాయిస్తే కఠిన చర్యలు తప్పవు

బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి కూకట్ పల్లి, డిసెంబర్ 2 (ప్రభాత ఉదయం) ప్రజా భద్రతను పెంపొందించడం, చట్టపరమైన నిబంధనలను పటిష్టంగా అమలు చేయడం లక్ష్యంగా బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో ఒక కీలక సమావేశం నిర్వహించారు. బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బాలానగర్ డివిజన్‌లోని హెూటళ్లు, లాడ్జిల యజమానులు, నిర్వాహకులు, ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు, చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిరోధించడానికి హెూటల్ యాజమాన్యాలు, స్థానిక పోలీసుల మధ్య సమన్వయం తప్పనిసరి అని ఏసీపీ నరేష్ రెడ్డి నొక్కి చెప్పారు. అనంతరం ఏసీపీ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. అతిథుల వివరాలు (విసిటర్, గెస్ట్ రిజిస్టర్) పక్కాగా నమోదు చేసి, వాటిని రోజువారీగా స్థానిక పోలీసులకు సమర్పించాలి. అతిథుల నుంచి చెల్లుబాటు అయ్యే గుర్తింపు ధ్రువీకరణ పత్రాలను సేకరించాలిని, తగినంత బ్యాకప్‌తో కూడిన పటిష్టమైన సీసీటీవీ కెమెరాల వ్యవస్థను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. మైనర్లకు రూమ్ కేటాయించటం పై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. హెూటల్ ప్రాంగణంలో ఏవైనా పెద్ద కార్యక్రమాలు, సమావేశాలు లేదా శిక్షణా తరగతులు నిర్వహించాలంటే పోలీసులకు ముందస్తు సమాచారం ఇచ్చి తగిన అనుమతి తీసుకోవాలన్నారు. పటిష్టమైన సెక్యూరిటీ స్కానర్లు, శిక్షణ పొందిన సెక్యూరిటీ గార్డుల వ్యవస్థతో కూడిన తగినంత భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. హెూటళ్లు, లాడ్జిల ప్రాంగణంలో వ్యభిచారం లేదా మాదకద్రవ్యాల అక్రమ రవాణాతో సహా ఎటువంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడకూడదని ఏసీపీ నరేష్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. ప్రజా భద్రతకు ముప్పు కలిగించే ఏదైనా నిర్లక్ష్యం లేదా ఉల్లంఘన జరిగినట్లయితే, సంబంధిత యాజమాన్యంపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాము. అన్ని సంస్థలు చట్టానికి అనుగుణంగా, బాధ్యతాయుతంగా పనిచేయాలి," అని ఏసీపీ స్పష్టం చేశారు. ఈ సమావేశం ద్వారా అన్ని సంస్థలు చట్టపరమైన నిబంధనలు, భద్రతా ప్రోటోకాల్‌లను కచ్చితంగా పాటించాలని, తద్వారా డివిజన్ పరిధిలో సురక్షితమైన వాతావరణాన్ని పెంపొందించాలని బాలానగర్ పోలీసులు కోరుతున్నారు.




## సమస్యలు పరిష్కరించేందుకు నాయకులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి

### టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

కూకట్ పల్లి, డిసెంబర్ 2 (ప్రభాత ఉదయం) నాయకులు ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగి వాటిని పరిష్కరించి ప్రజలకు చేరువ కావాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ సూచించారు. పార్టీ నాయకులు తూము సంతోష్, సయ్యద్ అయాన్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం కూకట్ పల్లి పార్టీ కార్యాలయం హేమ దుర్గా భవన్లో కేక్ కట్ చేసి రమేష్ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి, డిసెంబర్ 2 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ లో రెండు కోట్ల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులలో భాగంగా నిర్మిస్తున్న మొదటి అంతస్తు స్లాబు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో నిర్మిస్తున్న మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులలో భాగంగా మొదటి అంతస్తు స్లాబు నిర్మాణాన్ని నాణ్యతప్రమానాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. పీజేఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుంది అని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్ ను అన్ని హంగుల తో సకల సౌకర్యాల తో నిర్మిస్తామని కార్పొరేటర్ తెలియచేసారు. ఫంక్షన్ హాల్ పేద, మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలియచేసారు. ఫంక్షన్ హాల్ లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు, జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుంది అని అన్నారు. ఫంక్షన్ హాల్, చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, యాదగిరి, శ్రీను, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా లింగమయ్య జాతర మహెూత్సవాలు







అమరచింత, డిసెంబర్2(ప్రభాత ఉదయం)నెత్తిన బోనంతో కటారీలు చేతబూని, భేరీలు మోగించారు.. కాళ్లకు గజ్జెలు కట్టి నృత్యాలు చేస్తూ లింగమయ్య స్వామికి బోనాలు సమర్పించారు. ఓ లింగా.. ఓ లింగా అంటూ గుడి చుట్టూ అయిదు సార్లు ప్రదక్షిణలు చేశారు. ఇలా.. అమరచింత మండలం నందిమల్ల ఎక్స్ రోడ్డు గ్రామంలో శ్రీలింగమయ్య స్వామి ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు శ్రీలింగమయ్య స్వామి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళ లు బోనాలతో ఊరేగింపుగాడప్పు వాయిద్యాల మధ్య స్వామి ఆలయానికి ప్రత్యేక కుండలో తయారు చేసిన నైవేద్యాని లింగమయ్య స్వామి వారికి సమర్పించారు. అనంతరం శ్రీలింగమయ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలను సమర్పించారు. అంతకు ముందు శ్రీ లింగమయ్య జాతర ఉత్సవాల సందర్భంగా పోతురాజుల నృత్యాలు, బైనొల్ల పాటలతో గ్రామంలో వీదుల గుండా డప్పు వాయిద్యాలతో ఊరేగించారు. జాతర మహెూత్సవాల్లో గ్రామ పెద్దలు చుక్క చిన్న ఆశిరెడ్డి, మరాఠీ లక్ష్మారెడ్డి, చిన్నబాయి ఆశి రెడ్డి, పరిగి రంగారెడ్డి, బురుజు మన్యపురెడ్డి, చుక్క నరేంద్ర,దయానంద్,డాక్టర్ రాకేష్, చుక్క కృష్ణవర్ధన్, మొరెడ్డి ప్రభాకర్, జనార్దన్, వద్ది గడ్డ మునిరెడ్డి,సుదర్శన్ రెడ్డి, చుక్క తిరుపతిరెడ్డి,పరిగి శేకర్, బురుజు నరేష్, మోహన్, మరాఠీ శీను, మరాఠీ చంద్రశేఖర్, సుకర్ణ, అరవిందు,మొరెడ్డి ఆంజనేయులు, సత్యన్న, తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలి

### కలెక్టర్ నారాయణరెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 2(ప్రభాత ఉదయం) పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని రంగారెడ్డి జిల్లాలో రెవెన్యూ డివిజన్లలోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని 526 గ్రామ పంచాయతీల సర్పంచ్, 4668 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతోపాటు, ఓ.పీ.ఓల ర్యాండమైజేషన్ జరిపారు.అనంతరం పోలింగ్ సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారులు అన్ని విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల విధులు పూర్తి అవగాహనతో ఎలాంటి పొరపాట్లు జరగకుండా, రీపోలింగ్ కు అస్కారం లేకుండా విధులు నిర్వర్తించాలని జనరల్ అబ్జర్వర్ సూచించారు.ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, నోడల్ అధికారి శ్రీలక్ష్మి, నోడల్ అధికారులు, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జలమండలిలో 6 మంది ఉద్యోగులు పదవీ విరమణ

ఖైరతాబాద్, డిసెంబర్ 2(ప్రభాత ఉదయం) జలమండలి పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 6 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. వీరందరిని ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో పీ అండ్ ఏ సీజీఎం సురేష్, జీఎం సరస్వతి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పరిశ్రమలో పనిచేస్తూ కార్మికుడి మృతి



పటాన్ చెరు డిసెంబర్ 2(ప్రభాత ఉదయం): పార్కర్ పరిశ్రమలో పనిచేస్తూ కార్మికుడి మృతి చెందడంతో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. మృతుడు పెద్దకంజర్ల గ్రామానికి చెందిన కుమ్మరి కుమార్ (48) గా పోలీసులు గుర్తించారు. ఉదయం విధులకు హాజరైన కుమార్, పనిచేస్తున్న సమయంలో అకస్మాత్తుగా అపస్మారక స్థితిలోకి వెళ్లి కుప్పకూలినట్టు తోటి కార్మికులు చెప్పగా వెంటనే స్పందించిన పరిశ్రమ యాజమాన్యం అతన్ని హుటాహుటిన స్థానిక ఆసుపత్రికి తరలించిగా అప్పటికే మృతి చెందినట్లు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ధృవీకరించారు.మృతుడి కుటుంబ సభ్యులు, పెదకంజర్ల గ్రామస్తులు పరిశ్రమ గేటు వద్ద ఆందోళన చేపట్టారు. కుమార్ మృతి విషయంలో యాజమాన్యం బాధ్యత వహించి, కుటుంబానికి తక్షణ నష్టపరిహారం ప్రకటించాలని వారు డిమాండ్ చేసారు. రెండవ షిఫ్ట్ డ్యూటీకి వచ్చి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించిన కార్మికులను కూడా బంధువులు గేటు వద్ద అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకోవడంతో పటాన్ చెరు పోలీసులు పరిశ్రమ వద్దకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.



## రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

పటాన్ చెరు, డిసెంబర్ 2 (ప్రభాత ఉదయం): పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని తెల్లాపూర్ మున్సిపల్ ముత్తంగి పరిధిలోని పాశమైలారం 100 ఫీట్ల రోడ్డు నుండి డిఎన్ కాలనీ వరకు రెండు కోట్ల 10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సీసీ మరియు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608